# పడకేసిన పారిశుద్ధ్యం

- మురికి కాలువల్లో పేరుకుపోయిన పూడిక, పెరిగిన పిచ్చిమొక్కలు
- రోగాలబారిన స్థానికులు
- గ్రామాభివృద్ధిలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు

డ్రైనేజీ కనిపించకుండా పెరిగిన పిచ్చిమొక్కలు

డ్రైనేజీలో పేరుకుపోయిన పూడిక, చెత్త

బీబీపేట్(దోమకొండ), జనవరి 16 : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పడకేశాయి. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య పనుల గురించి పట్టించుకోవడం లేదు. తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దోమకొండలోని సంఘం టాకీస్ సమీపంలో లింగం వద్ద మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దోమలు వృద్ధి చెందుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు, 16వ వార్డులో ముదిరాజ్ సంఘం సమీపంలో మురికి కాలువలో పూడిక పేరుకుపోయింది. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని, జ్వరాలు వస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 6వ వార్డులో వాటర్ ప్లాంట్ సమీపంలో మురికి కాలువలను శుభ్రం చేయడం లేదని కాలనీ వాసులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయా కాలనీ వాసులు కోరుతున్నారు.

## బెల్ట్ షాపుల తనిఖీ

బీబీపేట్(దోమకొండ), జనవరి 16 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను ఎక్సైజ్ సీఐ మధుసూదన్‌రావు తనిఖీ చేశారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'గ్రామాల్లో జోరుగా లిక్కర్ దందా' అనే శీర్షిక గురువారం ప్రచురితమైన కథనానికి ఎక్సైజ్ సీఐ స్పందించారు. దోమకొండతో పాటు ముత్యంపేట, అంబారీపేట గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం తనిఖీ

సిబ్బందితో మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకుడు డాక్టర్ రవీంద్రనాయక్

కామారెడ్డి, జనవరి 16 : కామారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకుడు డాక్టర్ రవీందర్ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల వారీగా ప్రగతి గురించి ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలు, ప్రైవేట్ దవాఖానల రిజిస్ట్రేషన్ గురించి సమీక్షించారు. ప్రతి ఒక్క దవాఖాన తప్పకుండా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ కింద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పీహెచ్‌సీల్లో అదనపు గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాలని, హెచ్‌ఆర్ సిబ్బంది కొరత, జిల్లాకు కావాల్సిన అవసరాల గురించి ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రైవేట్ దవాఖాన రిజిస్ట్రేషన్‌పై ప్రత్యేక సెల్ ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ఎన్‌సీడీ ప్రోగ్రాంలో బ్లడ్ షుగర్ పరీక్షల గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి, ఈ పరీక్షలు పెరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు, డీఎంహెచ్‌వో చంద్రశేఖర్, డాక్టర్ శిరీష, డాక్టర్ అనురాధ, డాక్టర్ విద్య,డాక్టర్ ప్రభుదయ కిరణ్, మాస్ మీడియా అధికారి వేణుగోపాల్, హెచ్ ఈవో చలపతి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

కామారెడ్డి, జనవరి 16 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డిలోని బతుకమ్మకుంట కాలనీకి చెందిన మహ్మద్ ఖాసిం(56) గురువారం నేషనల్ హైవేపైన పని నిమిత్తం తన బొలేరో వాహనాన్ని తీసుకొని వెళ్లాడు. సిరిసిల్ల బ్రిడ్జి వద్ద రెయిలింగ్ పనులు చేస్తుండగా నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన ఖాసిం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య సుల్తానా బేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ తెలిపారు.

**పల్సర్ బైక్ ఢీకొని మరొకరు..**

కామారెడ్డి రూరల్, జనవరి 16 : కామారెడ్డి మండలం ఉగ్రవాయి ఎక్స్‌రోడ్డు వద్ద పల్సర్ బైక్ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మండలంలోని ఉగ్రవాయి ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం సాయంత్రం దోమకొండ మండలం లింగంపల్లికి చెందిన మల్లయ్య(67)టీవీఎస్‌పై వెళ్తుండగా పల్సర్ బైక్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన పల్సర్ బైక్ ఆచూకీ లభించలేదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సాగుకు యోగ్యం లేని భూములను గుర్తించాలి

**కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**

లింగంపేట(తాడ్వాయి), జనవరి 16 : మండలంలోని ఆయా గ్రామాల్లో సాగుకు యోగ్యంలేని వ్యవసాయ భూములను గుర్తించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. తాడ్వాయి మండల కేంద్రంలోని 107 సర్వే నంబర్‌లో ఉన్న వ్యవసాయ భూమిని పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సాగుకు యోగ్యంగా లేని భూములను అధికారులు గుర్తించాలని సూచించారు. గ్రామస్థాయిలో భూములు పరిశీలించి వివరాలు అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగుకు యోగ్యంగా లేని భూములు గుర్తిస్తున్నట్లు తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూములు ఈ నెల 20వ తేదీలోగా పరిశీలన బృందాలు సందర్శిస్తాయని తెలిపారు. గ్రామ స్థాయిలో భూములు గుర్తింపును తహసీల్దార్లు పర్యవేక్షించాలని సూచించారు. కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ రహీముద్దీన్‌తోపాటు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

**వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన ఉండాలి**

లింగంపేట, జనవరి 16 : వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ సూచించారు. లింగంపేటలోని మోయిన్ అహ్మద్ ఖాద్రీ ఆధ్వర్యంలో ఆయన ఫాం హౌస్‌లో గురువారం జాతీయ భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేని కారణంగా ప్రమాదాలకు గురవుతున్నట్లు తెలిపారు. అత్యధికంగా సెల్ ఫోన్ మాట్లాడుతు వాహనాలు నడపడంతోనే ప్రమాదాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడుపొద్దని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి మాట్లాడారు. కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని వాహనాలను నడపాలని సూచించారు. జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 122 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది ఖాద్రీ, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, కామారెడ్డి జిల్లా ఐఆర్‌సీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజన్న, రాష్ట్ర కమిటీ సభ్యుడు సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, డీఆర్డీవో సురేందర్, ఎల్లారెడ్డి సీఐ రవీందర్‌నాయక్, తహసీల్దార్ నరేందర్‌గౌడ్, ఎంపీడీవో నరేశ్, లింగంపేట ఎస్సై సుధాకర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు, యువకులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో 107 సర్వేనంబర్‌లో ఉన్న భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

## క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్

కామారెడ్డి, జనవరి 16 : జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టులో న్యాయవాద పరిషత్ 2025 క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీ.హెచ్.వీ.ఆర్.ఆర్ వరప్రసాద గురువారం ఆవిష్కరించారు. మైనార్టీ ఎంప్లాయీస్ క్యాలెండర్‌ను ఏఎస్పీ చైతన్యారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యదర్శి భార్గవ్ చంద్ర భూపాల్, కోశాధికారి గంగరాజు, న్యాయవాదులు, మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేసన్ జిల్లా అధ్యక్షుడు బషీర్, కార్యదర్శి రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, కోశాధికారి షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి పీహెచ్‌సీలో అమ్మ ఒడి

మాచారెడ్డి, జనవరి 16 : మండల కేంద్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యుడు ఆదర్శ్ 14 మంది గర్భిణులను పరీక్షించారు. వారికి అవసరమైన వైద్యపరీక్షలు చేశారు. సుఖ ప్రసవం కోసం ప్రభుత్వ దవాఖానల్లో కాన్పు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌వో వెంకటేశ్వర్‌రావు, పీహెచ్‌ఎన్ సుశీల, సూపర్‌వైజర్ గీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక'

బాన్సువాడ, జనవరి 16 : బాన్సువాడ నియోజకవర్గంలోని సబ్‌డివిజన్ విద్యుత్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను శుక్రవారం నిర్వహించనున్నట్లు బాన్సువాడ ఏడీఈ సంజీవరావు, ట్రాన్స్‌కో రూరల్ ఏఈ అనిల్ గురువారం సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు వేదిక ప్రారంభమవుతుందని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల సమక్షంలో పరిష్కారం అవుతాయని చెప్పారు.

**నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్'**

బాన్సువాడ టౌన్, జనవరి 16 : డయల్ యువర్ ఆర్టీసీ ఆఫీసర్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు నిజామాబాద్ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. బాన్సువాడ బస్ డిపో పరిధిలో సమస్యలపై ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావచ్చిని తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు 9959226020 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

## దాడి చేసిన వ్యక్తి అరెస్టు : రిమాండ్

నాగిరెడ్డిపేట, జనవరి 16 : వెంకంపల్లి గ్రామంలో శిఖం భూమి విషయమై పలువురిపై గొడ్డలితో దాడి చేసిన జమాకర్‌రెడ్డిని బుధవారం రాత్రి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్‌నాయక్ తెలిపారు. గురువారం సీఐ స్థానిక విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల క్రితం వెంకంపల్లి గ్రామశివారులో 10 ఎకరాల శిఖం భూమి ఉండగా.. దాన్ని గ్రామ అవసరాల కోసం వినియోగించుకోవాలని తీర్మానం చేసుకున్నారు. ఆ భూమిలో జమాకర్‌రెడ్డి కుటుంబసభ్యులు పంటను సాగు చేసుకుంటున్నారు. దానికి వచ్చిన భూమి భాగం డబ్బులను గ్రామస్తులకు ఇ వ్వాలని సూచించారు. వారు డబ్బు లు ఇవ్వకుండా పంటలను సాగు చేసుకోవడంతో, ఈయేడు పంటను వేయొద్దని సూచించారు. అయినప్పటికీ పంటను సాగు చేసేందుకు జమాకర్‌రెడ్డి యత్నించడంతో గ్రామస్తులు వెళ్లి ప్రశ్నించగా జమాకర్‌రెడ్డి గొడ్డలితో గ్రామానికి చెందిన సురేందర్‌రెడ్డితో పాటు మరొకరిపై దాడి చేసినట్లు చె ప్పారు. విచారణలో గొడ్డలితో దాడి చేసిం ది రుజువు కావడంతో జమాకర్‌రెడ్డిని అరెస్టు చేసి, రిమాండ్ చేసినట్లు సీఐ రవీందర్ నాయక్ తెలిపారు.

## క్రీడలతో మానసికోల్లాసం

కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు

లింగంపేట(ఎల్లారెడ్డి రూరల్), జనవరి 16: క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసికోల్లాసం కలుగుతుందని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని సత్యం టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ఏఎంసీ చైర్మన్ రజితావెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణతో కలిసి గురువారం ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యానికి దోహదపడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, నాయకులు, క్రీడాకారులు తది తరులు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★నేను దండుగుల శివకుమార్ తండ్రి దండుగుల నర్సయ్య, ఇ.నెం. 3-111/25, ఫతేపూర్, గ్రా॥ & మం॥ ఆర్మూర్ నిజామాబాద్ తెలంగాణ స్టేట్ నేను తేది: 02-01-2025 నాడు ఐస్సులో భీంగల్ నుండి ఆర్మూర్‌కి పోయే సమయంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ Y1775273 గలది ఎక్కడో పడిపోయింది. కావున దొరికినవారు ఈ నెంబర్‌కి తెలియజేయండి సెల్: 8106922036
NTZ-338393

పాస్‌పోర్ట్ పోయినది

★నేను సిర్సు ప్రశాంత్ తండ్రి సిర్సు ఎల్లయ్య, ని॥ ఇ.నెం. 1-88/4, గ్రా॥ లింగాపూర్ వౌత్, మం॥ భీంగల్, జి॥ నిజామాబాద్ తెలంగాణ స్టేట్ నేను తేది: 02-01-2025 నాడు ఐస్సులో భీంగల్ నుండి ఆర్మూర్‌కి పోయే సమయంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ X3109651 గలది ఎక్కడో పడిపోయింది. కావున దొరికినవారు ఈ నెంబర్‌కి తెలియజేయండి సెల్: 8919291097
NTZ-338393

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# పకడ్బందీగా రైతు భరోసా సర్వే చేయాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి

పెద్దకొడప్‌గల్ తహసీల్ కార్యాలయంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

పెద్దకొడప్‌గల్/గాంధారి/లింగంపేట/మద్నూర్, బీబీపేట్/బాన్సువాడరూరల్/కామారెడ్డి రూరల్/ రాజంపేట్/ భిక్కనూరు/బిచ్కుంద, జనవరి 16 : పెద్దకొడప్‌గల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి గురువారం సందర్శించారు. రైతు భరోసా సర్వేను వ్యక్తిగతంగా కాకుండా టీంతోనే పకడ్బందీగా నిర్వహించాలని రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. ఆమెవెంట తహసీల్దార్ దశరథ్, ఏవో కిషన్, ఆర్ఐ అంజయ్య, ఏఈవోలు ఉన్నారు. పిట్లం మండల కేంద్రంలోని శివారులో సాగు చేయని భూములను తహసీల్దార్ వేణుగోపాల్ పరిశీలించారు. ఆయనవెంట మండల ప్రత్యేక అధికారి వామన్‌రావు, ఆర్ఐ, ఏవో, ఏఈవోలు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేను పకడ్బందీగా చేపట్టాలని గాంధారి మండల ప్రత్యేకాధికారిణి లక్ష్మీప్రసన్న అన్నారు. మండలంలోని బొప్పాజివాడి, చద్మల్ గ్రామాల్లో చేపట్టిన సర్వేను తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్‌తో క లిసి ఆమె పరిశీలించారు. నూతన రేషన్ కార్డుల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తునూ పరిశీలించాలని లింగంపేట మండల ప్రత్యేకాధికారి, డీఆర్డీవో సురేందర్ సూచించారు. మండలంలోని మెంగారం గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను ఆయన పరిశీలించారు. పంటల సాగుకు పనికి రాని భూములను గుర్తించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్ అధికారులకు సూచించారు. లింగంపేటలో సాగుకు పనికి రాని భూముల సర్వేను ఆయన పరిశీలించారు. మండలంలోని భవానీపేట గ్రామంలో సర్వేను డీఆర్డీవో సురేందర్ పరిశీలించారు. మద్నూర్ గ్రామంతోపాటు మండలంలోని పెద్దశక్కర్గలో అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. మండల ప్రత్యేకాధికారి నాగరాజు, తహసీల్దార్ ముజీబ్, ఎంపీడీవో రాణి, వ్యవసాయాధికారి రాజు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట, దోమకొండ మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లో రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించాలని అడిషన్ కలెక్టర్ విక్టర్ అన్నారు. బీబీపేట మండలం తుజాల్‌పూర్, దోమకొండ మండలం చింతమాన్‌పల్లి గ్రామంలో రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు సత్యనారాయణ, సంజీవరావు, ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. బాన్సువాడ మండలంలోని చిన్నరాంపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎంపీవో సత్యనారాయణరెడ్డి తనిఖీ చేశారు. కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో ఎంపీవో హెప్సిబా రాణి ఆధ్వర్యంలో రేషన్ కార్డు సర్వేను పరిశీలించారు. కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి, శాబ్దిపూర్, అడ్లూర్ గ్రామాల్లో రైతు భరోసా సర్వే ను తహసీల్దార్ జనార్దన్ ప్రారంభించారు. రాజంపేట మండలంలో రేషన్ కార్డు లబ్ధిదారుల సర్వేను ఎంపీడీవో రఘురాం పరిశీలించారు. భిక్కనూరులో రేషన్ కార్డుల సర్వేను మండల ప్రత్యేకాధికారిణి రజిత పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక సర్వే పకడ్బందీగా నిర్వహించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.

## సీసీ రోడ్డు పనుల ప్రారంభం

పోతాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

లింగంపేట, జనవరి16: మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గురువారం ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.5లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని, దీని నిర్మాణంతో రాకపోకల సమస్య తీరుతుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్, మండల యూత్ విభాగం అధ్యక్షుడు రాజు, నాయకులు నగేశ్, సంద బాలయ్య, శివలాల్, శంకర్, అల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంఘ కార్యవర్గం ఎన్నిక

లింగంపేట, జనవరి 16: మున్నూరుకాపు సంఘ మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా గుండ బాలకిషన్, గౌరవ అధ్యక్షుడిగా పోశెట్టి, ఉపాధ్యక్షులుగా కొల్మి రాములు, గాలెం అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా పోకల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా కుల రాజేందర్, ఆకుల అనురాగ్, కోశాధికారిగా సబ్బిడి అంజయ్య, కార్యవర్గసభ్యులుగా సుభాష్, పరంధాములు, సాయిరాం, బాల్‌రాజ్, కాంతం, లింగం, కిష్టయ్య, సత్యం, శ్రీనివాస్, రవీందర్, సంతోష్, కాశీరాం, సాయిలును ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులను జిల్లా మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ శాలువాలు కప్పి సన్మానించారు.

## పోచమ్మ ఆలయానికి రూ.10లక్షల విరాళం

హైకోర్టు న్యాయవాది ఖాద్రీని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

లింగంపేట, జనవరి16: మత్తడి పోచమ్మ ఆలయానికి హైకోర్టు న్యాయవాది, జలమండలి మాజీ సభ్యుడు మోయిన్ అహ్మద్ ఖాద్రీ గురువారం 10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. మండల కేంద్రంలోని మత్తడి పోచమ్మ ఆలయానికి కమిటీ సభ్యులు అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో ఆలయ అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించిన న్యాయవాది ఖాద్రీ 10 లక్షల రూపాయలను ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయవాదికి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, గజమాల వేసి ఘనంగా సన్మానించారు.

**సోయా కొనుగోలు చేయాలని**

## సబ్ కలెక్టర్‌కు వినతి

మద్నూర్, జనవరి16 : మండలకేంద్రంలోని సోయా కొనుగోలు కేంద్రంలో తమ పంటను కొనుగోలు చేయాలని రైతులు తహసీల్ కార్యాలయానికి గురువారం తరలివచ్చారు. సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. తగిన సమయంలో తాము పంటను తీసుకువచ్చినా కొనుగోలు చేయలేదని వాపోయారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కొనుగోలుకు సంబంధించిన వివరాలను సొసైటీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజీబ్, వ్యవసాయాధికారి రాజు తదితరులు ఉన్నారు.

**ఎస్జీటీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినతి..**

బిచ్కుంద, జనవరి16 : మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎస్జీటీ ఉపాధ్యాయుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్జీటీ ఉపాధ్యాయ సంఘం సభ్యులు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

## బడిబయటి విద్యార్థిని గుర్తింపు

నాగిరెడ్డిపేట, జనవరి 16: మండలంలోని మెల్లకుంట తండాలో బడి మానేసి ఇంటివద్ద ఉంటున్న బాలికను గుర్తించినట్లు సీఆర్పీలు రాజయ్య, కృష్ణస్వామి తెలిపారు. మండలంలోని జాన్కంపల్లి, మేలకుంట, బెజ్‌గాం చెరువు, ఎర్రకుంట తండాల్లో గురువారం బడిబయటి విద్యార్థుల గుర్తింపు సర్వే చేపట్టామన్నారు. ఏడో తరగతి వరకు చదివిన బాలిక బడి మానేసి ఇంటి వద్ద ఉంటున్నదన్నారు. విద్యార్థినితో పాటు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, బాలికను మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్చినట్లు వారు తెలిపారు.

## అగ్రి కళాశాలను తరలించొద్దని వినతి

నాగిరెడ్డిపేట, జనవరి 16: మండలంలోని మాల్తుమ్మెదలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల తరలింపును నిలిపివేయాలని కోరుతూ హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ రాష్ట్ర ప్లానింగ్ అండ్ మానిటరింగ్ డైరెక్టర్ మల్లారెడ్డికి నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. 2015లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ఏర్పాటు చేసిన కళాశాలను తొలగించవద్దని ఆయనను కోరినట్లు చెప్పారు. కళాశాల తరలింపుతో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల విద్యార్థులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

## బ్యాంకు సేవలపై అవగాహన కలిగి ఉండాలి

బిచ్కుంద, జనవరి 16 : గ్రామీణ ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవలపై పూర్తి అవగా